## ఆల్ టైమ్ రికార్డు స్థాయికి బంగారం ధర... 10 గ్రాములు ఎంతంటే...!

దేశీయ మార్కెట్లో బంగారం, వెండి ధరలు సరికొత్త చరిత్ర సృష్టించాయి. పసిడి ధర చుక్కలనంటి, 10 గ్రాముల (తులం) బంగారం ధర ఏకంగా రూ. 1,05,000 మార్కును అధిగమించింది. మరోవైపు వెండి ధర కూడా రికార్డు స్థాయిలో కిలోకు రూ. 1,26,000కు చేరువై వినియోగదారులకు, ముఖ్యంగా ఆభరణాల ప్రియులకు భారీ షాక్ ఇచ్చింది. ఈ స్థాయిలో ధరలు పెరగడం మార్కెట్ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అంతర్జాతీయంగా నెలకొన్న ప్రతికూల పరిస్థితులే ఈ ధరల పెరుగుదలకు ప్రధాన కారణంగా నిపుణులు విశ్లేషిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా రాజకీయ అనిశ్చితి, ఆర్థిక అస్థిరతల నేపథ్యంలో పెట్టుబడిదారులు బంగారం, వెండి వంటి సురక్షితమైన పెట్టుబడి సాధనాల వైపు మొగ్గుచూపుతున్నారు. గ్లోబల్ మార్కెట్లో ఔన్సు బంగారం ధర 2,500 డాలర్ల పైకి చేరడం, డాలర్ విలువలో వస్తున్న మార్పులు దేశీయ ధరలపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతున్నాయి.

RNI No.: APTEL/2022/83523

# ప్రభ

వసంత

తెలుగు దిన పత్రిక

## విలేకర్లు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా ప్రచురితమవుతూ పాఠకుల ఆదరణ పొందుతున్న ప్రభ తెలుగు దిన పత్రికలోకి విలేకరులను ఆహ్వానిస్తున్నాం. రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు బ్యూరో ఇన్‌చార్జులు, స్టాఫ్ రిపోర్టర్స్, నియోజకవర్గ ఇన్‌చార్జులు, మండల స్థాయి విలేకర్లు కావలెను.

ఎడిటర్ :9494181170

సంపుటి (Volum) -04 సంచిక (Issue)-70 విజయవాడ | మంగళవారం 02 సెప్టెంబర్ 2025 | పేజీలు : 4 | వెల: రూ. 2/-

## భవిష్యత్తును ఊహించి ముందుకెళ్లే దార్శనికుడు సీఎం చంద్రబాబు: పవన్ కల్యాణ్




**అమరావతి ప్రభ ప్రతినిధి** చంద్రబాబు ముఖ్యమంత్రిగా తొలిసారి బాధ్యతలు చేపట్టి నేటికి 30 ఏళ్లయింది. ఈ నేపథ్యంలో ఆయనకు ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కూడా సీఎం చంద్రబాబును ఉద్దేశించి ప్రత్యేక సందేశం విడుదల చేశారు. చంద్రబాబు దార్శనికత కలిగిన ముఖ్యమంత్రి అని, తెలుగు రాష్ట్రాల అభివృద్ధిలో ఆయన ముద్ర చిరస్మరణీయం అని కొనియాడారు. "భవిష్యత్తును ఊహించి ప్రణాళికబద్ధంగా దూరదృష్టితో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన దార్శనికుడు చంద్రబాబు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా తొలిసారి ప్రమాణస్వీకారం చేసి నేటికి 30 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. పాలనా దక్షతతో ఆయన చేపట్టిన కార్యక్రమాలు, సంస్కరణలు అభివృద్ధిని పరుగులు పెట్టించాయి. పాలనలో ఎన్ని ప్రతికూలతలు ఎదురైనా సవాళ్లుగా స్వీకరించి ముందడుగు వేశారు. హైదరాబాద్ మాదాపూర్ ప్రాంతంలో కొండలు, గుట్టలుగా ఉన్న ప్రాంతాన్ని ఐటీ రంగానికి కేరాఫ్ అడ్రస్ గా మార్చిన ఘనత చంద్రబాబుకే దక్కుతుంది. 90వ దశకంలో ఆయన ఐటీ రంగానికి పెద్దపీట వేయడం వల్లే తెలుగు రాష్ట్రాల్లో మారుమూల గ్రామాల నుంచి ఐటీ ఉద్యోగులు వచ్చారు. రైతు బజార్ల ఏర్పాటు, డ్వాక్రా సంఘాల స్థాపన, పేదల కోసం వెలుగు ప్రాజెక్టు ప్రారంభం, మీసేవా కేంద్రాల ఏర్పాటు వంటి నూతన ఆవిష్కరణలు చంద్రబాబు ముందుచూపునకు నిదర్శనం. రాష్ట్ర విభజన అనంతరం క్లిష్ట సమయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. రాజధాని లేని రాష్ట్రంగా ఉన్న ఆంధ్రప్రదేశ్ ను ముందుకు తీసుకువెళ్లేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్లారు. ప్రజా రాజధానిగా అమరావతి, రాష్ట్రానికి జీవనాడి లాంటి పోలవరం ప్రాజెక్టు, వీటితోపాటు పారిశ్రామికవృద్ధి లక్ష్యంగా 2014లో పాలన మొదలుపెట్టారు. 2024లోనూ మరింత క్లిష్ట పరిస్థితుల్లో పాలనా పగ్గాలు చేపట్టారు. కఠిన సవాళ్లు ముందున్నా దృఢచిత్తంతో పాలన వ్యవస్థను ముందుకు తీసుకెళుతున్నారు. రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా కేంద్రంతో సత్సంబంధాలు కొనసాగిస్తూ అభివృద్ధి పనులు, వివిధ ప్రాజెక్టులకు నిధులు సాధించడం చంద్రబాబు నాయకత్వ లక్షణాలను తెలియజేస్తుంది. పాలనా వ్యవహారాల్లో టెక్నాలజీ వినియోగిస్తూ, ప్రజలకు సత్వర సేవలు అందేలా చేస్తున్నారు. దార్శనికత కలిగిన ముఖ్యమంత్రి నిర్దేశకత్వంలో మా మంత్రివర్గం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి నిబద్ధతతో పనిచేస్తోంది" అని పవన్ కల్యాణ్ తన ప్రకటనలో పేర్కొన్నారు.

## దమ్ముంటే అసెంబ్లీకి రండి... తేల్చుకుందాం

# వైసీపీకి చంద్రబాబు ఓపెన్ ఛాలెంజ్

- రాజంపేట పర్యటనలో సీఎం చంద్రబాబు పెన్షన్ల పంపిణీ
- దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి చర్చలో పాల్గొనాలని వైసీపీకి సవాల్
- బాబాయ్ హత్య, కోడికత్తి డ్రామాలపై చర్చకు తాను సిద్ధమన్న సీఎం
- అప్పులతో సంక్షేమం చేస్తే చిప్పే మిగులుతుందని పాత ప్రభుత్వంపై విమర్శ
- రాయలసీమను రతనాల సీమగా మార్చి చూపిస్తానని హామీ
- గత సర్కారులో అనర్హులకు పింఛన్లు ఇచ్చారని ఆరోపణ



**రాజంపేట ప్రభ ప్రతినిధి** ఎన్నికల ముందు 'సిద్ధం సిద్ధం' అని నినాదాలు చేసిన వారికి నేను సూటిగా సవాల్ విసురుతున్నాను. దమ్ముంటే అసెంబ్లీకి రండి.. ఎవరిది విధ్వంసమో, ఎవరిది అభివృద్ధో తేల్చుకుందాం" అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు వైసీపీకి బహిరంగ సవాల్ విసిరారు. రాజంపేట నియోజకవర్గంలోని బోయనపల్లిలో సోమవారం జరిగిన ప్రజావేదిక సభలో ఆయన ప్రసంగిస్తూ, గత ఐదేళ్ల పాలనపై చర్చకు తాను సిద్ధంగా ఉన్నానని, వైసీపీ నేతలు సిద్ధమేనా అని ప్రశ్నించారు. ఈ సవాల్ ప్రస్తుతం రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. గత ప్రభుత్వ హయాంలో జరిగిన ప్రతి అంశంపైనా చర్చకు సిద్ధమని చంద్రబాబు స్పష్టం చేశారు. "బాబాయ్ హత్యపై చర్చిద్దాం రండి. పులివెందుల, ఒంటిమిట్ట ఎన్నికల గురించి మాట్లాడుకుందాం. దళిత డ్రైవర్‌ను హత్య చేసి డోర్ డెలివరీ చేసిన ఘటనపై సమాధానం చెప్పాలి. కోడికత్తి డ్రామా, గులకరాయి డ్రామాలపై కూడా చర్చకు నేను సిద్ధం. వైసీపీ అడిగే ప్రతి ప్రశ్నకు సమాధానం చెప్పేందుకు నేను సిద్ధంగా ఉన్నాను, మరి చర్చించడానికి వైసీపీ సిద్ధమా?" అంటూ చంద్రబాబు తీవ్ర స్వరంతో నిలదీశారు. తనపై క్లైమోర్ మైన్లతో దాడి చేసినా చలించలేదని, తాను డ్రామాలు ఆడే వ్యక్తిని కాదని ఆయన అన్నారు. అంతకుముందు, ముఖ్యమంత్రి నేరుగా బోయనపల్లి గ్రామంలోని యడవల్లి సుమిత్రమ్మ ఇంటికి వెళ్లి ఆమెకు పెన్షన్ అందించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పెన్షన్ అనేది పేదలకు ఇచ్చే దానం కాదని, అది ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు. "తెలుగు వారికి పెన్షన్లను పరిచయం చేసింది ఎన్టీఆర్. ఆయన రూ. 30తో ప్రారంభిస్తే, మేం ఇప్పుడు రూ. 4000 ఇస్తున్నాం. దివ్యాంగులకు 12 రెట్లు పెంచింది టీడీపీ ప్రభుత్వమే" అని గుర్తుచేశారు. అయితే, గత వైసీపీ ప్రభుత్వం అవయవాలన్నీ సక్రమంగా ఉన్న తమ పార్టీ కార్యకర్తలకు కూడా దివ్యాంగుల పెన్షన్ ఇచ్చిందని, ఇలాంటి అనర్హులను ప్రజలే నిలదీయాలని పిలుపునిచ్చారు. అర్హులైన పేదలకే ప్రభుత్వ సంపద అందాలని ఆయన అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై మాట్లాడుతూ, "అప్పు చేసి పప్పు కూడు తింటే చివరికి చిప్పే మిగులుతుంది. అప్పులు చేసి బాగుపడ్డ వారు ఎవరూ లేరు" అంటూ గత ప్రభుత్వ ఆర్థిక విధానాలను చంద్రబాబు తీవ్రంగా విమర్శించారు. ఆదాయాన్ని పెంచి, ఆ సంపదను పేదలకు సంక్షేమం రూపంలో అందించడమే తన విధానమని పునరుద్ఘాటించారు. "నేను ఐటీ, హైటెక్ సిటీ అంటే ఎగతాళి చేశారు. కానీ ఇవాళ ప్రపంచవ్యాప్తంగా తెలుగు వారు ఉన్నతస్థాయిలో ఉన్నారంటే అందుకు ఐటీనే కారణం. డ్వాక్రా సంఘాలు పెట్టి మహిళలను ఆర్థికంగా నిలబెట్టాం. మేం చేసిన మంచిని ప్రజలు గుర్తుంచుకోవాలి" అని ఆయన కోరారు. రాయలసీమ అభివృద్ధికి తన ప్రభుత్వం కట్టుబడి ఉందని చంద్రబాబు హామీ ఇచ్చారు. "రాయలసీమను రతనాల సీమగా మార్చడమే నా లక్ష్యం. సీమకు నీళ్లిచ్చిన ఘనత ఎన్టీఆర్‌ది. ఆయన స్ఫూర్తితో రాయలసీమలో కరవును శాశ్వతంగా దూరం చేస్తాం. నిన్ననే కుప్పానికి నీళు తీసుకెళ్లాను, భవిష్యత్తులో రాజంపేట, కోడూరుకు కూడా సాగునీరు అందిస్తాం" అని భరోసా ఇచ్చారు. కరవు జిల్లా అయిన అనంతపురానికి కియా పరిశ్రమను తీసుకొచ్చి ఆ ప్రాంత రూపురేఖలు మార్చామని, అదే తరహాలో రాయలసీమకు పెద్ద ఎత్తున పెట్టుబడులు తీసుకొస్తామని తెలిపారు. ఆడబిడ్డల జోలికి వస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. తన బలం, బలగం ప్రజలేనని, వారి సహకారంతో రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తానని చంద్రబాబు పేర్కొన్నారు.

## ఆంధ్రుల చరిత్రలో ఆధునిక యుగ వైతాళికుడు నారా చంద్రబాబు నాయుడు




**అమరావతి ప్రభ ప్రతినిధి** ఆంధ్రుల చరిత్రలో ఆధునిక యుగ వైతాళికుడు నారా చంద్రబాబు నాయుడు అని రాష్ట్ర వైద్య ఆరోగ్య మంత్రి, ఎన్‌టీఆర్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. చంద్ర బాబునాయుడు మొదటిసారి ముఖ్యమంత్రిగా పదవిని చేపట్టి 30 సంవత్సరాలయిన సందర్భంగా చంద్రబాబునాయుడుకు శుభాకాంక్షలు తెలిపారుగత 30 ఏళ్ళల్లో 15 ఏళ్ల పాటు సిఎంగా, మరో 15 ఏళ్ళ పాటు ఉమ్మడి, విభజనాంతర రాష్ట్రాల్లో ప్రతిపక్ష నాయకునిగా సమర్ధవంతంగా చంద్రబాబు పనిచేశారుతెలుగుజాతి వికాసానికి చంద్రబాబు ఎనలేని సేవలందిస్తున్నారుటిడిపి వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని ప్రతిష్టింప చేస్తే... చంద్రబాబు తెలుగుజాతి ప్రతిభా పాటవాలను విశ్వవ్యాప్తం చేశారు మొదటిసారి సిఎం అయినప్పటి నుంచి తెలుగు యువతను ఆధునిక సాంకేతిక విజ్ఞాన దిశగా నడిపించారుపాలనా రంగంలో పెద్ద ఎత్తున సాంకేతిక విజ్ఞాన వినియోగాన్ని ప్రవేశపెట్టి ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు చంద్రబాబు శ్రీకారం చుట్టారుపలు రంగాల్లో సంస్కరణలు ప్రవేశపెట్టి ప్రజోపయోగం కోసం పెను మార్పులకు బాటలు వేసిన ధీశాలి చంద్రాబాబుసంక్షేమం, అభివృద్ధి నడుమ ఉన్న అవినావభావ సంబంధాన్ని గుర్తించి పాలనకు సరికొత్త నిర్వచమిచ్చిన చంద్రబాబు అభినందనీయులుజాతీయ రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తూ తెలుగు రాష్ట్రాల ప్రయోజనాల కోసం కృషి చేస్తున్న చంద్రబాబు అని కొనియాడారు

## దివ్యాంగుల పెన్షన్ ను రూ.15 వేలు పెంచిన ఘనత

# మా ప్రభుత్వానిదే

## మంత్రి నాదెండ్ల మనోహర్



**అమరావతి ప్రభ ప్రతినిధి** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రతి నెలా ఎన్టీఆర్ భరోసా పేరిట పెన్షన్ల పంపిణీ చేపడుతున్న సంగతి తెలిసిందే. ఇవాళ (సెప్టెంబరు 1) రాష్ట్రవ్యాప్తంగా పెన్షన్ల పంపిణీ జరుగుతోంది. సెప్టెంబర్ నెల కోటా కింద రాష్ట్రవ్యాప్తంగా 63,61,380 మంది లబ్ధిదారులకు పింఛన్లు అందించేందుకు ప్రభుత్వం రూ. 2,746.52 కోట్లను విడుదల చేసింది. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని మంత్రి నాదెండ్ల మనోహర్, గుంటూరు జిల్లా తెనాలి నియోజకవర్గంలోని జాగర్లమూడి గ్రామంలోని సుల్తానాబాద్ కాలనీల్లో పర్యటించి, లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి పింఛన్లను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ, పంపిణీ ప్రక్రియలో పూర్తి పారదర్శకత తీసుకువచ్చేందుకే లబ్ధిదారుల ఇంటి వద్దకే నేరుగా పెన్షన్ మొత్తాన్ని అందిస్తున్నామని తెలిపారు. కేవలం తెనాలి నియోజకవర్గంలోనే 35,563 మందికి రూ. 14.99 కోట్లను పంపిణీ చేస్తున్నట్లు ఆయన వివరించారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సాధారణ పెన్షన్‌ను రూ. 2,000 నుంచి రూ. 4,000కు, దివ్యాంగుల పెన్షన్‌ను అర్హతను బట్టి రూ. 6 వేలు, రూ. 10 వేలు, రూ. 15 వేలకు పెంచిన ఘనత తమ ప్రభుత్వానిదేనని ఆయన అన్నారు. వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు వంటి నిస్సహాయ వర్గాలను ఆదుకోవడమే లక్ష్యంగా ఎన్టీఆర్ భరోసా పథకాన్ని అమలు చేస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. దేశంలోనే సామాజిక భద్రతా పెన్షన్లకు అత్యధికంగా ఖర్చు చేస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశేనని ఆయన స్పష్టం చేశారు. అర్హులైన వారు తమ పేర్లను నమోదు చేసుకోవాలని, కొత్తగా దరఖాస్తు చేసుకున్న వితంతువులకు కూడా త్వరలోనే పెన్షన్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో భాగంగా మంత్రి నాదెండ్ల మనోహర్ పలు స్థానిక అభివృద్ధి పనులపై హామీ ఇచ్చారు. జాగర్లమూడిలో సదరం క్యాంపు ఏర్పాటు చేస్తామని, పాఠశాల భవనం, పంచాయతీ కార్యాలయం, రహదారుల నిర్మాణ పనులు చేపడతామని తెలిపారు.

## ఈసీ, రాజకీయ పార్టీల మధ్య విభేదాలు... సుప్రీంకోర్టు సంచలన వ్యాఖ్యలు

**ఢిల్లీ** బీహార్ ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై దాఖలైన పిటిషన్ల విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పుల కోసం నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ వరకు అవకాశం ఉంటుందని ఎన్నికల సంఘం (ఈసీ) కోర్టుకు స్పష్టం చేసింది. దీంతో సెప్టెంబర్ 1తో ముగిసిన గడువుపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తేలిపోయింది. బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో, ఎన్నికల సంఘం ఆగస్టు 1న ఓటర్ల ముసాయిదా జాబితాను విడుదల చేసింది. దీనిపై అభ్యంతరాలు తెలిపేందుకు సెప్టెంబర్ 1ని తుది గడువుగా నిర్ణయించింది. ఈ గడువును పొడిగించాలని కోరుతూ కొందరు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై ఈరోజు విచారణ జరిగింది. ఈ సందర్భంగా ఎన్నికల సంఘం తన వైఖరిని తెలియజేసింది. అభ్యంతరాలను సెప్టెంబర్ 30 తర్వాత కూడా స్వీకరిస్తామని, నామినేషన్ల ప్రక్రియ ముగిసేంత వరకు సవరణలు కొనసాగుతాయని సుప్రీంకోర్టుకు హామీ ఇచ్చింది. ఈసీ వివరణ అనంతరం, సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఎన్నికల సంఘం, రాజకీయ పార్టీల మధ్య ఇలాంటి విభేదాలు తలెత్తడం దురదృష్టకరమని అభిప్రాయపడింది. అదే సమయంలో, ఓటర్ల జాబితాలో ఫిర్యాదులు చేయడంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు వాలంటీర్లను నియమించాలని బీహార్ లీగల్ సర్వే అథారిటీని ఆదేశించింది. కాగా, ఈసీ విడుదల చేసిన ముసాయిదా జాబితా నుంచి సుమారు 65 లక్షల మంది ఓటర్ల పేర్లను తొలగించడం, పౌరసత్వంపై అనుమానాలున్న 3 లక్షల మందికి నోటీసులు జారీ చేయడం రాష్ట్రంలో తీవ్ర చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. ఈ పరిణామాల నేపథ్యంలోనే ఈ అంశం సుప్రీంకోర్టుకు చేరింది.

## ఉప ముఖ్యమంత్రివ పవన్ కల్యాణ్ తో వి.హెచ్.పి. నేతల భేటీ



**విజయవాడ ప్రభ ప్రతినిధి** విశ్వ హిందూ పరిషత్ అఖిల భారత ఆర్గనైజింగ్ సెక్రెటరీ జనరల్ మిలింద్ పరాందే సోమ వారం సాయంత్రం మంగళగిరిలో రాష్ట్ర ఉపముఖ్య మంత్రి పవన్ కల్యాణ్ తో మర్యాదపూర్వకం గా భేటీ అయ్యారు. వి.హెచ్.పి. ప్రతినిధులు రాష్ట్రంలో దేవాలయాల నిర్వహణ, అభివృద్ధి, ధార్మిక ప్రచారం, సేవా కార్యక్రమాలపై చర్చించారు. ఈ ఏడాది జనవరిలో విజయవాడ వేదికగా నిర్వహించిన హైందవ శంఖారావం డిక్లరేషన్ గురించి వివరించారు. వి.హెచ్.పి. అఖిల భారత ఉపాధ్యక్షుడు గోకరాజు గంగరాజు, ఏపీ, తెలంగాణ క్షేత్ర కార్యదర్శి టి.సత్య రవికుమార్, రాష్ట్ర అధ్యక్షుడు ఒబిలిశెట్టి శ్రీవెంకటేశ్వర్లు, రాష్ట్ర కోశాధికారి వి.దుర్గా ప్రసాదరాజు పాల్గొన్నారు.

# అన్నమయ్య... ఇక అంతేనయ్య!: షర్మిల




**అమరావతి ప్రభ ప్రతినిధి** అన్నమయ్య ప్రాజెక్టు పునర్నిర్మాణం విషయంలో గత వైసీపీ ప్రభుత్వం, ప్రస్తుత కూటమి ప్రభుత్వం రెండూ ఘోరంగా విఫలమయ్యాయని ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విమర్శించారు. ప్రాజెక్టు కొట్టుకుపోయి ఐదేళ్లు గడిచినా, 39 మందిని బలిగొన్న ఆ ఘోర విపత్తు బాధితుల జీవితాలు ఇంకా కన్నీళ్లలోనే మగ్గుతున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. రెండు ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా అన్నమయ్య ప్రాజెక్టు 'అనాథ ప్రాజెక్టు'గా మారిపోయిందని ఆమె అన్నారు. "అన్నమయ్య..ఇక అంతేనయ్య. ప్రాజెక్ట్ కొట్టుకు పోయి 5 ఏళ్లు దాటినా పునర్ నిర్మాణానికి దిక్కులేదు. 39 మందిని బలిగొన్న ఘోర విపత్తులో జరిగిన నష్టాన్ని పూడ్చే మనసు ప్రభుత్వాలకు లేదు. 5 ఊళ్లు కొట్టుకుపోతే పునరావాసానికి రూపాయి ఇచ్చింది లేదు. సర్వం కోల్పోయిన నిరాశ్రయులను నేటికి ఆదుకున్నది లేదు. గత ముఖ్యమంత్రి జగన్ గారు రూ. 800 కోట్లతో మరమ్మతులు అంటూ హడావిడి చేయడం తప్ప ప్రాజెక్ట్ ను కట్టింది లేదు. పునరుద్ధరణ పేరుతో 3 ఏళ్లు గడిపారే తప్ప... తట్టెడు మట్టి వేయలేదు.

మిగతా 2లో

# సంపాదకీయం

## ఏంటీ... పవన్ త్రిశూల్.. మంత్రం?

జనసేన అధినేత పవన్ కల్యాణ్.. తాజాగా త్రిశూల్ పేరుతో ఒక కీలక కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. విశాఖలో ముగిసిన సేనతో సేనాని కార్యక్రమంలో దీనిని ప్రకటించారు. ఇది తారకమంత్రంగా పనిచేస్తుం దని చెప్పారు. దీంతో ఇప్పుడు ఏ ఇద్దరు జనసేన కార్యకర్తలు కలుసుకున్నా.. త్రిశూల్ గురించిన చర్చే జరుగుతోంది. మరి ఇది ఏంటి? దీనివల్ల పార్టీకి ఎలాంటి ప్రయోజనం జరుగుతుంది? పార్టీ ఏవిధంగా పుంజుకుంటుంది? అనే విషయాలు ఆసక్తిగా మారాయి. 1) పార్టీ లో కార్యకర్తలను బలోపేతం చేయడం: దీనిని మరింత విస్తరించనున్నారు. ప్రస్తుతం నగరాలు, పట్టణాలకే పరిమితమైన జనసేన సభ్యత్వాన్ని త్వరలోనే గ్రామీణ స్థాయికి తీసుకువెళ్తారు. గ్రామ గ్రామానా కూడా.. జనసేన జెండా ఎగురవేసే ప్రయత్నాలు ముమ్మరం చేయనున్నారు. తద్వారా ఎక్కవ మందికి పార్టీని చేరువ చేయనున్నారు. ఇది తొలి మంత్రం. 2) నాయకత్వం: పార్టీలో చేరిన వారు.. ప్రస్తుతం ఏచేయాలన్న విషయంపై సందిగ్ధ పరిస్థితి ఏర్పడింది. ఏం చేస్తే.. ఏం జరుగుతుందో అనే చర్చ కూడా ఉంది. ఇక, మీదట అలాంటి చర్చకు తావు లేకుండా.. నాయకత్వ పటిమను పెంచుతారు. ప్రతి మూడు మాసాలకు కార్యకర్తల నుంచి నాయకులను తయారు చేస్తారు. లేదా గుర్తిస్తారు. వారికి కీలక బాధ్యతలు అప్పగిస్తారు.తద్వారా.. పార్టీలో గుర్తింపు లభించేలా చేస్తారు. ఇది నాయకుల సంఖ్యను పెంచేందుకు దోహదపడనుంది. ఇది రెండో మంత్రం. 3) భద్రత–బాధ్యత: ఇది త్రిశూల్ కార్యాచరణలో కీలకమని పవన్ చెబుతున్నారు. పార్టీ నాయకులకు , వారి కుటుంబాలకు కూడా పార్టీ అండగా ఉంటుంది. అదేసమయంలో వారి బాధ్యతలను కూడా పెంచుతుంది. వచ్చే పదేళ్లలో పార్టీని జాతీయస్థాయిలో విస్తరించాలన్న ప్రణాళిక ఉన్న నేపథ్యంలో మూడో దశకు చేరుకున్న కార్యకర్తలు.. ఎమ్మెల్యే స్థాయిలో బాధ్యతలు అప్పగించనున్నారు. వారికిఅదేసమయంలో పార్టీలోనూ మంచి గుర్తింపు.. వారికి అధికార ప్రతినిధులుగా మంచి రాణింపు వచ్చేలా చేస్తారు. ఇలా.. త్రిశూల్ కార్యాచరణ ద్వారా.. పార్టీని మూడు రూపాల్లో డెవలప్ చేయాలన్నది సేనాని పెట్టుకున్న లక్ష్యం.

## సంపాదనతో సేవా కార్యక్రమాలు చేపట్టడం గొప్ప వ్యక్తిత్వం"' మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు"



**పెళ్లకూరు:ప్రభ ప్రతినిధి** స్వార్థపూరితమైన నేటి రోజుల్లో సంపాదించిన సంపదతో సేవా కార్యక్రమాలతోపాటు, ఉపాధి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప వ్యక్తిత్వంతో కూడిన మంచి లక్షణం అని భారత మాజీ ఉ పరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు ప్రశంసించారు. సోమవారం తిరుపతి జిల్లా పరిధిలోని పెళ్లకూరు గ్రామంలో ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ జిల్లా స్థాయిలో గుర్తింపు పొందిన భాస్కర్ రావు – లలితమ్మ చారిటబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ చాగణం. గౌరీ శంకర్, ప్రెసిడెంట్ వరలక్ష్మి ఏర్పాటుచేసిన లలితమ్మ విద్యా వికాస్ ఉపకార వేతనాల పంపిణీ, డి అడిక్షన్ సెంటర్ శంకుస్థాపన, లలితమ్మ జిమ్– పార్కు ప్రారంభోత్సవాల కార్యక్రమానికి మాజీ ఉపరాష్ట్రపతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఆయనతోపాటు సతీమణి,ఆయన కుమార్తె నెల్లూరు స్వర్ణభారత ట్రస్టీ, దీప వెంకట్, స్థానిక ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం లను వేద మంత్రోచ్ఛారణ మధ్య ట్రస్ట్ యాజమాన్యం మంగళ మేళాల మధ్య ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు మాట్లాడుతూ నేడు ఎందరో ఆర్థికపరమైన సంపాదనతో సంపన్నులు అవుతున్న ప్రజా సేవా కార్యక్రమాలు ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహించే గుణాలు ఏ కొద్దిమందికో ఉంటాయన్నారు. కన్న తల్లిదండ్రుల సేవలను, ఉన్న ఊరును మరచిపోకుండా చాగానం చారిటబుల్ ట్రస్ట్ పేరుతో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న గౌరీ శంకర్ – వరలక్ష్మి దంపతులను అభినందిస్తూ, కొని ఆడారు. తిరుపతి జిల్లా పరిధిలో ని పెళ్లకూరు గ్రామంలో పుట్టి, హైదరాబాదు నగరంలో స్థిరపడిన గౌరీ శంకర్ ఎందరో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ, ఇటు పుట్టిన గ్రామంలో కూడా గత కొనేళ్ళుగా పలు జిల్లాలలో బాటసారుల విశ్రాంతి కోసం బల్లలు ఏర్పాటు చేశారు అదేవిధంగా మండల పరిధిలో ఉచిత నీటి సరఫరా, ఉచితంగా కళ్యాణ మండపం, ప్రతి ఇంటికి మామిడి చెట్టు, వృద్ధాప్య లకు కంటి చూపుకు శస్త్ర చికిత్సలు, వైద్య శిబిరాలు, నిరుద్యోగులకు కుట్టు,అల్లికలు, కంప్యూటర్, తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సోమవారం లలితమ్మ విద్యా వికాస్ ఉపకార వేతనం పథకం క్రింద తిరుపతి, నెల్లూరు జిల్లాలోని నిరుపేద, తల్లిదండ్రులు లేని విద్యార్థులకు 25000 వంతున 60 మందికి వెంకయ్య నాయుడు చేతుల మీదుగా పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతేకాకుండా స్కాలర్షిప్ కు దరఖాస్తు చేసుకున్న 17 మంది విద్యార్థులకు పదివేలవంతున చెక్కులను పంపిణీ చేశారు. ప్రభుత్వాలు ప్రజల కోసం ప్రకటిస్తున్న ఉచిత పథకాలను అలవాటు చేయకూడదని అన్నారు. పిల్లలను చిన్నతనం నుండే క్రమశిక్షణతో పెంచుతూ, మన దేశ సంస్కృతి, సంప్రదాయ విధానాలను కూడా అలవాటు పడే విధంగా తీర్చిదిద్దాలన్నారు. ఈ సందర్భంగా చాగనం చారిటబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ గౌరీ శంకర్ మాట్లాడుతూ నా తల్లిదండ్రుల రుణం తీర్చుకోవాలి, పుట్టిన ఊరికి మేలు చేయాలి, సంపాదనలో సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఉద్దేశంతో తల్లిదండ్రుల పేరున ట్రస్ట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి నాతో పని చేస్తున్న నాలుగు వేల మంది కార్మికుల శ్రమ కూడా సేవా కార్యక్రమాల్లో ఉ ందని గుర్తు చేశారు. నిరుపేదలు, తల్లిదండ్రులు కోల్పోయిన విద్యార్థులకు ప్రతి ఏటా ఆర్థికపరమైన ఉపకార వేతనాలు పంపిణీ చేయడం జరుగుతుంది అని చెప్పారు. ఎందరో నిరుద్యోగులు శిక్షణ కార్యక్రమాలు పూర్తిచేసుకుని వారి జీవనోపాధికి అవసరమైన ఆర్థిక వనరులు సమకూర్చుకోవడం సంతోషదాయకమన్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే విజయ శ్రీ మాట్లాడుతూ మన నియోజకవర్గంలోని మారుమూల గ్రామమైన పెళ్లకూరు గ్రామాన్ని గుర్తుపెట్టుకుని సంస్థ ద్వారా ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తూ, ప్రజలకు ఆర్థికపరమైన ఉపాధి చూపిస్తూ సేవా కార్యక్రమాలు చేపడుతున్న గౌరీ శంకర్ దంపతులను అభినందించారు ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు, రంగినేని కృష్ణయ్య, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, స్వర్ణ భారత్ ట్రస్ట్, మేనేజింగ్ ట్రస్టీ దీప వెంకట్ తదితరులు చాగనం చారిటబుల్ ట్రస్ట్ సేవలను గురించి వివరించారు. వెంకయ్య నాయుడు దంపతులకు వినాయకుడు, వెంకటేశ్వర స్వామి ప్రతిమలను బహూకరించారు.ఈ కార్యక్రమంలో చాగనం ట్రస్ట్ సీఈవో సీతారాం నాయుడు, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ కృష్ణ, నెల్లూరు తిరుపతి జిల్లాల నుండి ప్రజలు, ఉపకార వేతనం లబ్ధిదారులు పాల్గొన్నారు.

# దారిని మింగుతున్న డయాగ్నోస్టిక్ సెంటర్....

- ముస్సిపాలిటీ అధికారికి ఈ ఆక్రమణ కనిపించడం లేదా....
- ముస్సిపాలిటీ ఉన్నత అధికారి ప్రతాపం పేదవారి మీదైనా... పెద్ద వారి మీద మీ ప్రతాపం చూపించలేరా....!
- ఈ ఆక్రమణ వల్ల నిత్యం ట్రాఫిక్ తో సతమతం అవుతున్న పేట ప్రజలు....
- ఆక్రమణ అరికట్టాల్సిన అధికారులే అండగా నిలుస్తున్నారా అంటూ ప్రజలలో సందేహాలు మొలకెత్తుతున్నాయి....
- ముస్సిపాలిటీకి మూడు నామాలు పెడుతున్న డాక్టర్....





**ప్రభ సుల్లరుపేట ప్రతినిధి** తిరుపతి జిల్లా, సూళ్లూరుపేట పారిశ్రామికంగా అభివృద్ధి చెందడంతో ఇతర రాష్ట్రాల నుంచి ప్రజలు సూళ్లూరుపేట చుట్టుపక్కల ప్రాంతాలలో కాపురం ఉంటున్నారు....పెద్ద సంఖ్యలో ప్రజలు రోజువారి పనుల మీద సూళ్లూరుపేటకు వచ్చి వెళుంటారు....ఆర్ అండ్ బి రోడ్డు ఆక్రమణ వల్ల ట్రాఫిక్ సమస్య తారాస్థాయికి చేరుతోంది... వాహనదారులు, పాదచారులు, ట్రాఫిక్ సమస్య వల్ల శతమాతమైపోతున్నారు.. .ప్రజలు ఎటు పోతే మాకేమిటి అంటూ అధికారులు కడుపులో నీళ్లు కదలకుండా కార్యాలయంలో కాలు మీద కాలు వేసుకుని కూర్చొని కునుకు తీస్తున్నారు....ఇలా ఎవరికి నచ్చినట్టు వారు ముస్సిపాలిటీ నిబంధనలకు విరుద్ధంగా భవనాలను రోడ్డు మీదకు కట్టేస్తున్నారు....సంబంధిత ముస్సిపాలిటీ అధికారులు కళ్లతో చూస్తూ కూడా స్పందించకపోవడంలో అంతరార్థం ఏమిటో... హాస్పిటల్ యజమానులతో చీకటి ఒప్పందం కుదుర్చుకున్నారా...! అంటూ పట్టణ ప్రజలు గట్టిగానే ప్రశ్నిస్తున్నారు...ఇకనైనా సంబంధిత ముస్సిపల్ అధికారులు ఆక్రమణలను తొలగిస్తారో లేదో చూద్దాం అంటున్న పట్టణ ప్రజలు....

## దళిత రైతులు పై అధికారి నిరంకుశ వైఖరిని ఖండిస్తున్నాం సిపిఎం...

**దళిత రైతు పట్ల కనికరం లేని అధికారులు**

**దళితులను చిన్నచూపు చూస్తున్న అధికారులు ఇది తగదు అంటూ హెచ్చరిచ్చిన సిపిఎం నాయకులు**



**ప్రభ ప్రతినిధి సైదాపురం** సైదాపురం మండలం మొలకలపూండ్ల రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్ 500 2బి1 పరిధిలోగల పొలంలో వెంకటేశ్వర్లు , శంకరయ్య, పెంచలయ్య, నిమ్మ సాగు చేసుకుంటున్నారూ వీళ్లు గత 16 సంవత్సరాల నుండి సాగు చేసుకుంటున్నారు ఇలాంటి సమయంలో గత పది రోజుల నుండి దళిత రేతులపై పోలీసులు మరియు అధికారులు వచి ఇబ్బందులు గురి చేయడం సరికాదని స్థానిక ఎమ్మార్వో సుభద్ర గారిని కలిసి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అల్లాడి గోపాల్ వినతి పత్రం అందించారు ఈ సందర్భంగా దళితుల పొలాలను అప్పగించాలని , తెలియజేశారు గతంలో ఉన్న ఎమ్మార్వో గారు వీళ్లకు పట్టాలను మంజూరు చేయడం జరిగింది కానీ ఇప్పుడు ఈ ఎమ్మార్వో గారు నాకు సంబంధం లేదు అని చెప్పడం విడ్డూరంగా ఉందని మంజూరు చేసిన మండల అధికారులు ఇప్పుడు సంబంధం లేనట్టుగా వ్యవహరించడం ఖండిస్తున్నామని తెలియజేశారు దళిత పొలాల జోలికి వస్తే ఊరుకోమని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పంచేటి, శ్రీనివాసులు ఎమ్మార్పీఎస్ మండల నాయకులు గంగాధర్ సిఐటియు నాయకులు, చింతగుంట శ్రీనివాస్, రైతులు భాగ్యమ్మ, వెంకటరమణమ్మ, లక్ష్మమ్మ, పార్వతి, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు

## పింఛన్లు పంపిణీ చేసిన టిడిపి నాయకులు



**ప్రభ ప్రతినిధి బుచ్చిరెడ్డిపాలెం** బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీలోని ఏడవ వార్డులో వార్డు ఇన్చార్జ్ రఫీ, ఆధ్వర్యంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి పట్టణ అధ్యక్షుడు గుత్తా శ్రీనివాసులు, మాజీ ఎంపీటీసీ పర్వీన్, పాల్గొని నూతనంగా మంజూరు అయిన పెన్షన్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా గుత్తా శీనయ్య మాట్లాడుతూ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆదేశాలతో స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి పింఛన్లను పంపిణీ చేస్తున్నమన్నారు. ఒకటో తేదీ ఉదయాన్నే పింఛన్లు అందజేయడంతో వృద్ధుల కళ్ళల్లో సంతోషం కనిపిస్తుందన్నారు. పింఛన్లు తొలగిస్తున్నారని దుష్ప్రచారం జరుగుతుందని మండిపడ్డారు. అలాంటి దుష్ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దని సూచించారు. స్థానిక నాయకులతో కలిసి పింఛన్కు అర్హులైన వారిని గుర్తించి వారికి నూతన పింఛన్లు కూడా అందజేస్తున్నమన్నారు. స్థానిక నాయకులకు అధికారులు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ టిడిపి నాయకులు సందాని, సర్దార్, సుభాహనీ, అల్తాఫ్, అనీస్, షబ్బీర్, ఖాదర్ భాషా, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు లాంటి విజన్ ఉన్న నాయకుడు రాష్ట్రానికి అవసరం




**ప్రభ ప్రతినిధి బుచ్చిరెడ్డిపాలెం** చంద్రబాబు నాయుడు లాంటి విజన్ ఉన్న నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉండటం గర్వకారణమని టిడిపి నాయకులు కొనియాడారు.ఈ మేరకు బుచ్చిరెడ్డిపాలెం పట్టణంలోని స్థానిక టి.ఎన్.ఆర్ ఫంక్షన్ హాల్ లో చంద్రబాబు నాయుడు తొలిసారిగా సీఎంగా ప్రమాణస్వీకారం చేసి 30 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కోవూరు నియోజకవర్గం లోని టిడిపి నాయకులు సంబరాలు చేసుకున్నారు. కేక్ కట్ చేసుకొని పరస్పరం తినిపించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని వ్యతిరేకిస్తూ ఆనాడు దివంగత నేత నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారన్నారు. ఆయన తదనంతరం ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు అధికారం చేపట్టి ఓ విజన్ తో ముందుకు సాగుతున్నారని తెలిపారు. ప్రతి పేదవాడు ఆర్థికవంతులుగా ఎదగాలని ఆయన చేసిన కృషి మరువలేనిదన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల బదిలీల లో నాయకుల పాత్ర లేకుండా బదిలీలు సజావుగా సాగేందుకు శ్రీకారం చుట్టిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. రాష్ట్రం విడిపోయిన తర్వాత అప్పుల ఊబిలో ఉన్న కూడా ఆయన అభివృద్ధితోపాటు ప్రజలకు సంక్షేమాలు అందిస్తున్నారన్నారు. 2024లో తిరిగి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే దిశగా కృషి చేస్తున్నారన్నారు. 2047 విజన్ తో నేడు ఆయన ముందుకు వెళుతున్నారని చెప్పారు. పేదవాడు ధనికుడు అవ్వాలని పి4 విధానం తెచ్చి పేదల తలరాతను మార్చేందుకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో చైర్పర్సన్ మోర్ల సుప్రజ మురళి, వైస్ చైర్మన్ శివ కుమార్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు గుత్తా శ్రీనివాసులు, జొన్నవాడ దేవస్థానం మాజీ చైర్మన్ పుట్ట లక్ష్మీ సుబ్రహ్మణ్యం నాయుడు, కోవూరు మండల అధ్యక్షుడు సురేష్ రెడ్డి,టిడిపి నాయకులు బత్తల హరికృష్ణ, ఎం వి శేషయ్య, దొడ్ల కోదండయ్య, అమర్నాథ్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ పర్వీన్, నియోజకవర్గంలోని పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.తదితరులు పాల్గొన్నారు

## ఉదయగిరి నార్త్ పాఠశాలలో విద్యార్థులు దిగ్భ్రాంతి



**ఉదయగిరి ప్రభ ఆర్ సి ఇంచార్జ్:** ఉదయగిరి పట్టణంలోని నార్త్ ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి విద్యార్థి మృతి పట్ల మండల విద్యాశాఖ అధికారులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు సంతాపం ప్రకటించారు. పాఠశాల విద్యార్థి షేక్ సమీవుల్లా ఆదివారం విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందిన విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న ఎంఈవోలు తోట శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు విద్యార్థి భౌతికాయానికి నివాళులర్పించారు.

## ఉదయగిరిలో ఈనెల 5న మిలాద్ ఉన్ నబీ



**ఉదయగిరి ప్రభ ఆర్ సి ఇంచార్జ్:** ఉదయగిరి పట్టణంలో సెప్టెంబర్ ఐదు శుక్రవారం ఆరున్నర గంటల నుంచి సయ్యద్ అబ్దుల్ ఖాదర్ ఖాన్ సాహెబ్ ఔలియా వారి దర్గా షరీఫ్ నుంచి, మహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి జన్మ దినోత్సవ సందర్భంగా ఉదయగిరి పుర వీధుల గుండా జులూస్ ముబారక్ జరుగును. అనంతరం మహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి పవిత్ర పాద చిహ్నమును దర్గా షరీఫ్ అందు దర్శనార్థం చూపబడును. అనంతరం పెద్ద మసీదు ఆవరణమునందు భోజన సహపంతి ఏర్పాటు చేయడమైనది. కావున భక్తులందరూ విచ్చేసి పై కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా దర్గా కమిటీ ఓ ప్రకటనలో కోరింది.

## ఎన్నికల హామీని కూటమి ప్రభుత్వం అమలు చేయాలి



**ఉదయగిరి ప్రభ ఆర్ సి ఇంచార్జ్** : గత ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఏర్పడే ముందు మేనిఫెస్టోలో 50 సంవత్సరాలు దాటిన ప్రతి ముస్లింకి బీసీలకు పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చారని ప్రభుత్వం గడుస్తున్న ఆ ఊసే లేదని సోమవారం డిప్యూటీ తహసిల్దార్ షాజియా కు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం ఎన్నికలు ఇచ్చిన ఈ హామీని తొందరగా ఇచ్చి వాళ్ళని ఆదుకుంటారని మనవి చేసుకుంటున్నాం.పాల్గొన్న వాళ్లు అవాజ్ కమిటీ సభ్యులునాయబ్ రసూల్, సాహెబ్ నాయక్, నజీర్, భాషామహబూబ్ బాషా, ఫరీద్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టంపై అవగాహన



**శ్రీకాళహస్తి : ప్రభ న్యూస్ ఆర్ సి ఇంచార్జ్** :శ్రీకాళహస్తి మండల వ్యవసాయ శాఖ అధికారి కార్యాలయంలో రైతు సేవ కేంద్రం సిబ్బందికి సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్క అధికారి సమాచారం హక్కు చట్టంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రజలు ఏ విధమైన సమాచారాన్ని అడిగినప్పుడు వారికి 30 రోజులలోపు సమాచారాన్ని అందించవలసిన బాధ్యత అధికారులపై ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది, మండల వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# బాలింతలకు పౌష్టికాహారం పంపిణీ చేసిన కృప సేవా చాటిబుల్ ట్రస్ట్




**ప్రభ ప్రతినిధి –గూడూర్ రూరల్**తిరుపతి జిల్లా గూడూరు పట్టణంలోని ప్రభుత్వ హాస్పిటల్ నందు కృప సేవా చారిటబుల్ ట్రస్ట్ సభ్యుల సొంత నిధులతో ప్రతి నెల క్రమం తప్పకుండా గర్భిణీ స్త్రీలకు మరియు బాలింతలకు పాలు, రొట్టె పంపిణీచేపడుతున్న కార్యక్రమంలో భాగంగా ఈరోజు 01/09/2025 వ తేదీ సోమవారం ప్రభుత్వ హాస్పిటల్ సూపర్డెంట్ డాక్టర్ షరీనా చేతులమీందగా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు....డాక్టర్ షరీనా మాట్లాడుతూ పోషకాహారం తీసుకున్నప్పుడే గర్భిణులకి రక్తహీనత సమస్య రాకుండా ఉంటుందని, పుట్టబోయే బిడ్డ సైతం ఆరోగ్యంగా ఉంటారని ఆమె తెలిపారు. అలాగేకృప సేవ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు సొంత నిధులతో ప్రతినెల క్రమం తప్పకుండా గర్భిణీ స్త్రీలకు మరియు బాలింతలకు పాలు, రొట్టె పంపిణీ చేయడం చాలా గొప్ప విషయమని అలాగే ట్రస్ట్ సభ్యులందరూ కూడా అష్టైశ్వర్యాలతో ఆ భగవంతుడు దీవించాలని మనసారా కోరుకుంటున్నాను అని అన్నారు..కృప సేవా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు కటకం శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రతి నెల ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం ఇవ్వడం జరుగుతుంది. అని తెలిపారు...ఈ కార్యక్రమంలో కృప సేవా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు కటకం శ్రీనివాసులు, జాయింట్ సెక్రెటరీ పేయ్యల రమణయ్య, సలహాదారి చవల సురేంద్రబాబు, సభ్యులు కసుకుర్తి కోటేశ్వరరావు కళ్యాణ,హాస్పిటల్ సిబ్బంది సాయి తదితరులు పాల్గొన్నారు

# స్మార్ట్ రేషన్ కార్డ్ అందజేసిన పుంగునూరు నియోజకవర్గ ఇన్చార్జ్ తెలుగుదేశం పార్టీ చల్లా బాబు రెడ్డి



**రొంపిచర్ల ప్రభ ప్రతినిధి –** చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గం రొంపిచర్ల మండలం లో స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ మొదట ప్రార్థన గీతంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో పుంగునూరు తెలుగుదేశం ఇంచార్జ్ చల్ల బాబు రెడ్డి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ గతంలో రేషన్ కార్డుల వల్ల ప్రజలు ఇబ్బంది పడ్డారని కొత్త స్మార్ట్ రేషన్ కార్డ్ ఉపయోగకరంగా ఉంటుందని ఆయన వ్యాఖ్యానించారు ఇప్పుడు నారా చంద్రబాబు నాయుడు మనకు చాలా సంక్షేమ కార్యక్రమాలను చేపట్టారని నారా చంద్రబాబు నాయుడుని చల్లా బాబు రెడ్డి కొనియాడారు ఈ కార్యక్రమంలో ఆయన రేషన్ స్మార్ట్ కార్డులను ప్రజలకు అందజేశారు ఈ కార్యక్రమంలో కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ ఉయ్యాల రమణ, మాజీ ఎంపీటీసీ అమర్నాథ్ రెడ్డి,రేషన్ డీలర్లు, మరియు తెలుగుదేశం కార్యకర్తలు నాయకులు ప్రజలు పాల్గొన్నారు మహిళలు భారీ సంఖ్యలో ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# ఓట్లు చోరీ పై కాంగ్రెస్ పార్టీ నిరసన కార్యక్రమం.

**బిజెపి వైఖరి ని ఖండించిన మైనార్టీ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్ కె బాషా.**




**జిల్లా ఇంచార్జ్ సెప్టెంబర్ 1(ప్రభ ప్రతినిధి):** కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోమవారం అన్నమయ్య జిల్లా పీలేరు నియోజక వర్గం వాల్మీకి పురం నందు పార్టీ నియోజకవర్గం ఇంచార్జి సోమశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఓట్ చోరీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ రాష్ట్ర కిసాన్ చైర్మన్ సింగం రామకృష్ణ రెడ్డి, జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు హిదయ్ తుల్లా హుసేని, గుర్రం కొండ మండల మైనార్టీ అధ్యక్షులు ఖాజా, మస్తాన్ రెడ్డి లు హాజరయ్యారు. దేశంలో జరుగుతున్న ఓట్ చోరీ కి వ్యతిరేకం గా నినాదాలు చేశారు. దేశ వ్యాప్తంగా ప్రతి పక్ష నేతగా రాహుల్ గాంధీ పర్యటించి ప్రజలను చైతన్య పర్చి ఓట్లు చోరీ జరిగిన విదానాలను నిరూపించారని స్పష్టం చేశారు.అలాగే ప్రధాన కూడలిలో ఓటు చోరీ నిరసన ద్వారా ప్రజలను చైతన్య పరిచారు. ఈ సందర్బంగా డాక్టర్ ఎస్ కె బాషా మాట్లాడుతూ ఓట్ చోరీ నిరసన ద్వారా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్లమెంట్ సాక్షిగా రాహుల్ గాంధీ ఓట్ చోరీ పై ఆధారాలతో నిరూపించారని ప్రకటించారు. దీనిపై ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి నిరసన దీక్షలతో ప్రజలకు ఓట్ చోరీ పై మరింత అవగాహన పెరుగు తుందని ఆశా భావం వ్యక్తం చేశారు.అలాగే ప్రజాస్వామ్యాన్ని రక్షించాలని కోరారు. దేశవ్యాప్తంగా ఓటర్లు జాబితా లో జరిగిన అవక తవకలపైన కాంగ్రెస్ పార్టీ పోరుబాట పోరు బాట పట్టిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చత్రపతి శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించిన.

**పుణ్య దంపతులు నాయకుల సుధాకర్-బేబీ.**



**మహాబూబాబాద్ జిల్లా ప్రతినిధి** (కురవి) సెప్టెంబర్01 (ప్రభ):కందికొండ గ్రామంలో బీసీ కాలనీలో వినాయక చవితి సందర్భంగా చత్రపతి శివాజీ యూత్ అసోసియేషన్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో పుణ్య దంపతులు నాయకుల సుధాకర్–బేబీ ఆధ్వర్యంలో అన్నప్రసాదం కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పుణ్య దంపతులు మాట్లాడుతూ.మా గ్రామంలోని మహాగణపతి నవరాత్రుల సందర్భంగా ఐదవ రోజు పురస్కరించుకొని 800లకు పైగా భక్తులకు గ్రామ ప్రజలకు కుల పెద్దలకు అన్నదాన ప్రసాదం వడ్డించే విధంగా అన్ని విధాలుగా కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న సర్వశక్తి సంపన్నుడైన పార్వతి దేవి ముద్దుల పుత్రుడు మహాగణపయ్య నవరాత్రి పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించామని అన్నారు. సకల దేవతలను పూజించే ముందు మొదటి పూజ వినాయకునికి చేస్తేనే మిగతా దేవతల ఆశీర్వాదాలు లభిస్తాయని.కోరిన కోరికలు తీరుతాయని బ్రహ్మ విష్ణు మహేశ్వరులు విగ్నేష్ మహా రాజుకి వరం ప్రసాదించారు. మొదటి పూజ గణపయ్యను పూజించకుంటే ఏ పూజ అయిన సిద్ధించదని సకల దేవతలు వారికి వరం ఇచ్చారని అన్నారు.ఈ నవరాత్రులు ఆయనని పూజించుకోవడం మాకు మహా ఆనందంగా ఉందని అన్నారు.పంటలు బాగా పండాలని,చిన్నపిల్లలు పెద్దలు ఆయురారోగ్యాలతో ఉండాలని పుణ్య దంపతులు కోరారు.ఈ కార్యక్రమంలో చత్రపతి శివాజీ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు గడ్డి కొప్పుల అశోక్,కమిటీ సభ్య లు నాయకుల చంటి,గడ్డి కొప్పుల నాగరాజు,భూపతి వెంకన్న,బొర్రోత్ శీను,బాలే ఘాట్ వెంకటేష్,భూపతి అశోక్,బొర్రోత్ యుగంధర్, నాయకుల వెంకటేష్, నాయకుల ప్రభాస్,భూపతి మధు,భూపతి లోహిత్,బాలే ఘాట్ దయాకర్,గడ్డికొప్పుల చంటి,బొర్రోత్ శ్రీకాంత్ కుల పెద్ద మనుషులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నేత్రదానం చేద్దాం చిరంజీవులుగా ఉందాం.

**డిప్యూటీ. హెచ్. ఈ. ఓ. మహమ్మద్ రఫీ**

**జిల్లా ఇంచార్జ్ సెప్టెంబర్ 1(ప్రభ ప్రతినిధి):** నేత్రధానం చేద్దాం –అమరజీవి గా ఉందాం అని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ అన్నారు. జాతీయ నేత్రదాన పక్షోత్సవాల లో (ఆగష్టు 25నుండి సెప్టెంబర్ 8వరకు )భాగంగా డి. ఎమ్. హెచ్. ఓ. వారి ఆదేశాల మేరకు జిల్లా అందత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ అంజలి దేవి అధ్యక్షతన మండల కేంద్రం లోని సోషల్ వెల్ఫేర్ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులకు నేత్రదానం యొక్క ప్రాముఖ్యత, ఆవశ్యకత, ఎవరు నేత్రదానం చేయవచ్చు, ఎవరిని సంప్రదించాలి అనే అంశాలపై డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డిప్యూటీ. హెచ్. ఈ. ఓ మహమ్మద్ రఫీ మాట్లాడుతూ మనదేశం లో నేటికి 1.2మిలియన్ ల మంది కార్నియల్ అందత్వం తో బాధ పడుచున్నారని, ప్రతీ సంవత్సరము 20వేల నుండి 30వేల కొత్త కేసులు ఈ కార్నియల్ అందత్వ%శీ% తో నమోదు అవుతున్నాయి. కార్నియ అంటే కంటి నల్ల గుడ్డు పైన పారదర్శకంగా ఉండే పొర. ఈ పొరకు ఏదైనా గాయం అయి లేదా అంటు వల్ల స్వచ్ఛత పోతే కంటి చూపు పాక్షికంగా లేదా పూర్తిగా పోయి అందత్వం వస్తుంది. దీనినే కార్నియల్ బ్లాయిండ్నెస్ అంటారు. ఈ కార్నియల్ అందత్వానికి కారనాలు కార్నియాకు దెబ్బ లేదా గాయం కావడం, పోషకాహర లోపం, అంటువ్యాధులు సంభవించడం, రసాయనిక చర్యల వల్ల జరుగు ప్రమాదాలు, జన్యు పరమైన జబ్బులు, ఆపరేషన్ తరువాత వచ్చే ఇన్ఫెక్షన్లు కావచ్చు. పోగొట్టుకున్న కంటి చూపును చికిత్స ద్వారా లేదా నేత్ర దానం ద్వారా పొందవచ్చు. కార్నియల్ అందత్వం నివారించతగినది లేదా చికిత్స చేయతగినది. నేత్రదానానికి అర్హత ఏ వ్యక్తి అయినా స్త్రీ కానీ పురుషుడు కానీ ఏ మతానికి చెందిన వారైనా నేత్రదానం చేస్తున్నట్టు ప్రకటించిన లేదా ప్రకటించక పోయిన కళ్ల ను దానం చేయవచ్చు. నేత్రదానం చేయుటకు సమీపంలో ఉన్న కంటి బ్యాంకు వారిని సంప్రదించాలి. ఏ వయసు వారైనా,కళ్ళజోడు పెట్టుకునే వారు, షుగర్ బి. పి, ఉబ్బసం వ్యాధులతో బాధపడే వారు కూడా నేత్ర దానం చేయవచ్చు. కంటి శుక్లాల ఆపరేషన్ చేయించుకున్న వారు కూడా నేత్రధానం చేయవచ్చు. ఈ దానం చేయుటకు ఒకే ఒక షరతు ఏమంటే కార్నియ స్వచంగా, ఆరోగ్యాంగా ఉండాలి.మరణించిన ఆరు గంటల లోపు నేత్రలను తీయవలసి ఉంటుంది. అందుకే చనిపోయిన వెంటనే దగ్గర లోని ఐ బ్యాంకు వారికి సమాచారం ఇవ్వాలి. మరణించిన వ్యక్తి వద్ద ఫ్యాన్ లు ఆపి వేయాలి. ఏ. సి. లేదా



కూలర్ లు ఆన్ చేసి ఉంచాలి. తడపిన దూది ని ఐస్ తో పాటుగా మూతబడిన కంటి పైన ఉంచాలి. తలకింద తలగడ పెట్టి తల ఎత్తు గా ఉండేలా చూడాలి. నేత్రదానం చేసిన వ్యక్తి నుండి రక్త పరీక్ష కు గాను 10ఎమ్. ఎల్ రక్తాన్ని తీస్తారు. శిక్షణ పొందిన వ్యక్తి స్టేరైలు పద్ధతి ద్వారా కళ్ళను బయటకు తీస్తారు. దీనివల్ల ముఖం పై ఎలాంటి మచ్చ పడదు. ముఖం వికృతంగా మారదు. నేత్రదానం వల్ల ఇద్దరు దృష్టి హీనులకు నేత్ర జ్యోతి లభిస్తుంది. ఎందుకంటే అందత్వం లో గల ఒక వ్యక్తికి, దానం లభించిన ఒక కన్నుని మాత్రమే దానంగా ఇవ్వడం జరుగుతుంది. కంటి బ్యాంకు లో ఉన్న వెయిటింగ్ లిస్ట్ ప్రకారం అవసరం ఉన్న రోగికి కబురు పెట్టడం జరుగుతుంది. దానం చేయబడిన నేత్రాలను ఎన్నడూ అమ్మడం జరగదు.కార్నియ పొందిన వ్యక్తి పేరును రహస్య%శీ%గా ఉంచుతారు.కావున నేత్రధాన ఉద్యమం లో పాల్గొని ప్రజలను చైతన్యం చేద్దాం.ఈ సంవత్సరము తీమ్ నేత్రధానం చేద్దాం ప్రతీ రోజు హీరోలుగా ఉందాం.నేత్రదానాన్ని కుటుంబ వారసత్వంగా పాటించి ఇద్దరి అంధులకు చూపుని ఇద్దాం.అనంతరం నేత్రదాన అవగాహనా ప్రతిజ్ఞ ను విద్యార్థులు చే చేయించి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ అంజలి దేవి, వైస్ ప్రిన్సిపాల్ గులాబ్జాన్, అధ్యాపకులు, టి. బి. పర్యవేక్షకులు నాగిరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

# యూరియా కోసం రోడ్డెక్కిన రైతన్నలు




**ప్రభ మరిపెడ** మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గం మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని జాతీయ రహదారిపైయూరియా కోసం రోడ్డెక్కిన రైతన్నలు అన్నదాతల ఆగ్రహం ఉవ్వెత్తున ఎగిసింది. యూరియా అందకపోవడంతో రైతులు భారీ రాస్తారోకో చేపట్టి రహదారిని స్తంభింపజేశారు.పంటలు ఎండిపోతున్నా, ఎరువులు అందకపోతే ఎలా సాగు చేయాలంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమం మరింత ఉధృతం చేస్తాంఅని రైతులు అన్నారు.ఈ నిరసనతో ఖమ్మం,వరంగల్ జాతీయ రహదారిపై రెండు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ స్తంభించింది. వందలాది వాహనాలు రోడ్డుపై ఆగిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.రైతులు మాట్లాడుతూ ,పంటలకు సమయానికి ఎరువులు అందకపోతే కష్టాలు మాకు, నష్టాలు దేశానికే,అని ఆవేదన వ్యక్తం చేశారు. సమయానికి యూరియా సరఫరా చేయాలని, రైతాంగం సమస్యలను నిర్లక్ష్యం చేస్తే మరింత పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.ప్రతిసారీ విత్తనాలు, ఎరువుల కొరతతో రోడ్డెక్కాల్సిన పరిస్థితి వస్తోందని, ప్రభుత్వం రైతుల సమస్యలను పక్కన పెట్టి పెద్ద పెద్ద వాగ్దానాలకే పరిమితం అవుతోందని రైతులు మండిపడ్డారు. రైతన్నల సమస్యలకు పరిష్కారం చూపకపోతే జాతీయ రహదారులే మళ్లీ రణరంగాలవుతాయని రైతులు స్పష్టం చేశారు

# పెన్షన్ డబ్బులతో సచివాలయ లైన్ మెన్ పరార్.



**జిల్లా ఇంచార్జ్ సెప్టెంబర్ 1(ప్రభ ప్రతినిధి):** ప్రతి నెల వృద్ధులు, వికలాంగులకు ప్రభుత్వం అందజేసే పింఛన్ డబ్బులతో ఉద్యోగి పరారైన సంఘటన అన్నమయ్య జిల్లాలో చోటు చేసుకొంది. కురబలకోట ఎంపీడీఓ గంగయ్య తెలిపిన సమాచారం మేరకు వివరాలిలా ఉన్నాయి. అంగళ్లుకు చెందిన జె. వెంకటేష్ కురబలకోట మండలం తెట్టు సచివాలయంలో లైన్ మెన్ గా పనిచేస్తున్నాడు. అయితే ఎన్టీఆర్ భరోసా సామజిక పింఛన్ల పంపిణీలో భాగంగా తెట్టు దళితవాడను వెంకటేష్ కు అప్పగించారు. మొత్తం 80మందికి పైగా లబ్ధిదారులకు 4.69,500 రూపాయలు సోమవారం ఉదయం పంపిణీ చేయాల్సి ఉండగా ఆ డబ్బు తీసుకొన్న వెంకటేష్ పంపిణీ చేయకుండా పరారైనట్లు అధికారులు నిర్ధారించారు. ఈ విషయాన్ని జిల్లా అధికారులకు ఇప్పటికే సమాచారం ఇచ్చామని, పోలీసులకు ఫిర్యాదు కూడా చేసామని ఎంపీడీఓ గంగయ్య వెల్లడించారు. లబ్ధిదారులకు పింఛను పంపిణీకి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

# బీచ్ రాజు పల్లిలో వినాయక నవరాత్రుల సందడి

**లడ్డు వేలంపాటలో పాల్గొన్న**
**జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు**




**ప్రభ మరిపెడ**మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం బీచ్ రాజుపల్లి గ్రామంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. గ్రామంలో ప్రతిష్ఠించిన గణనాథునికి ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించగా, అనంతరం సంప్రదాయంగా లడ్డు వేలంపాటను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు పాల్గొన్నారు. స్థానిక భక్తులు, గ్రామ పెద్దలు, యువత పెద్ద ఎత్తున హాజరై వేలంపాటలో ఉత్సాహంగా పాల్గొన్నారు.లడ్డు ప్రసాదం కోసం భారీగా పోటీ పడటంతో కార్యక్రమం ఉత్సాహభరితంగా మారింది. గణనాథుని ఆశీస్సులతో గ్రామానికి శ్రేయోభివృద్ధులు కలగాలని భక్తులు ఆకాంక్షించారు. వినాయక నవరాత్రుల వేదికగా భక్తి భ్రాతృత్వం ఉత్సాహం ఒకే వేదికపై ప్రతిఫలించిన సందడి బీచ్ రాజుపల్లిలో కనువిందు చేసింది.

# రేపు రక్తదాన శిబిరాన్ని జయప్రదం చేయండి: బసవనూరు భాస్కర్



**చిట్టమూరు ప్రభ ప్రతినిధి** జనసేన అధినేత,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని మంగళవారం ఉదయం చిట్టమూరు మండల కేంద్రానికి కూడలి ప్రాంతమైన కొత్తగుంటలో నిర్వహిస్తున్న రక్తదాన శిబిరాన్ని జయప్రదం చేయాలని జనసేన ఉమ్మడి నెల్లూరు జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి,వాకాడు ఏఎంసి డైరెక్టర్ బసవనూరు భాస్కర్ కోరారు.మెగా అభిమానులు,జనసేన నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పెద్ద ఎత్తున రక్తదాన శిబిరంలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ సోషల్ (ఇంచార్జీ) మీడియా కో-ఆర్డినేటర్ గా నియమితులైన కొర్ని అనిల్.




**మహాబూబాబాద్ జిల్లా ప్రతినిధి** (కురవి) సెప్టెంబర్01 (ప్రభ):డోర్నకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి మరో శక్తివంత మైన బలం చేరింది.కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో–ఆర్డినేటర్గా కొర్ని అనిల్ నియమితులయ్యారు.ఎన్నికైన ఎమ్మెల్యే రామచంద్రనాయక్ విశ్వసనీయ అనుచరుడిగా కొర్ని అనిల్ ఇప్పటివరకు పార్టీ కార్యకలాపాల్లో కీలక పాత్ర పోషించారు.సోషల్ మీడియా వేదికల ద్వారా పార్టీ సిద్ధాంతాలు,అభివృద్ధి పథకాలు,ప్రజా సమస్యల పరిష్కారంలో ఎమ్మెల్యే రామచంద్రనాయక్ కృషిని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యతను స్వీకరించారు.ఈ నియామకాన్ని కాంగ్రెస్ నాయకులు హర్షిస్తూ,యువత లో పార్టీ ఆలోచనలను బలంగా వ్యాప్తి చేసి,పార్టీ బలోపేతానికి కొర్ని అనిల్ మరింత కృషి చేస్తారని నమ్మకం వ్యక్తం చేశారు.

# నేదురు మల్లిని కలిసిన వైఎస్సార్ సీపీ నూతన అధ్యక్షులు నాయుడు

**ప్రభ వాకాడు ప్రతినిధి** వాకాడు మండల కేంద్రంలోని వెంకటగిరి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షులు నేదురు మల్లి, రామ్ కుమార్ రెడ్డిని ఆయన స్వగృహం నందు మర్యాదపూర్వకంగా కలిసిన వాకాడు మండల వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులు ఏనుగు సుధాకర్ నాయుడు రామ్ కుమార్ రెడ్డికి నాయుడు ధన్యవాదాలు తెలిపారు అనంతరం రామ్ కుమార్ రెడ్డి సుధాకర్ నాయుడు కు శాలువాలతో సన్మానించి మండలంలో పార్టీ బలోపేతానికి కష్టపడి పని చేయాలని పార్టీలో విభేదాలు లేకుండా అందరూ కలిసికట్టుగా ఉండి పార్టీకి పనిచేయాలని ప్రజా సమస్యలపై పోరాడాలని ఆయన అన్నారు తిరుపతి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కొడవలూరు భక్తవత్సల రెడ్డి మాట్లాడుతూ నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలుపుతూ పార్టీలోనే కార్యకర్తలకు నాయకులకు అందుబాటులో ఉంది పార్టీని ముందుకు తీసుకెళ్లాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పలువురు సర్పంచులు వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొని నాయుడుకు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి దువ్వూరు మధుసూదన్ రెడ్డి, నాగూర్ రెడ్డి మధు రెడ్డి గూడూరు సుధాకర్ రెడ్డి వాకాడు పంచాయతీ ఉపసర్పంచ్ యువ నాయకుడు



పాపారెడ్డి రాజశేఖర్ రెడ్డి వాకాడు సర్పంచ్ బండి వెంకట రత్నమ్మ బి వెంకట రత్నం వాకాటి రవి చంగాల సుబ్బారెడ్డి గురునాథ మున్నాహారెడ్డి పెళ్లూరు కోటీశ్వరుడు రవి రెడ్డి ముట్టింబాకు మధు రెడ్డి విజయ్ కుమార్ రెడ్డి మారం రెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి సుమంత్ బందిల వెంకటయ్య మరియు కోట చిత్తమూరు వాకాడు ముఖ్య వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు


# అర్హులైన ప్రతి ఒక్కరికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందజేస్తాం- ఎం తిరుమలరెడ్డి

**రామచంద్రాపురం సెప్టెంబర్ 01( ప్రభ):** మండలంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఎన్టీఆర్ భరోసా పింఛన్లను లబ్ధిదారులకు అందజేస్తామని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మేకల తిరుమలరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని వేపకుప్పం పంచాయతీ కూనేపల్లి ఏ ఏ డబల్యు లో ఇంటింటా పింఛన్ల కార్యక్రమం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో అనర్హులు కూడా అంగవైకల్య ధ్రువీకరణ పత్రాలు పొంది బోగస్ పింఛన్లను పొందడంతో ప్రభుత్వం విచారణ చేసి అనర్హులను గుర్తించిందన్నారు.. సెప్టెంబర్ నెల కు సంబంధించి ఒక్క పింఛను కూడా తొలగించకుండా అందరికీ ప్రభుత్వం పింఛన్లు పంపిణీ చేస్తున్నదని లబ్ధిదారులకు గుర్తు చేశారు. సింగిల్ విండో చైర్మన్ చేకూరి జనార్దన్ చౌదరి మాట్లాడుతూ పింఛన్లు తొలగిస్తున్నారని దుష్ప్రచారాన్ని నమ్మొద్దు అని ప్రజలకు సూచించారు. టిడిపి అధికార ప్రతినిధి ఎన్ చిన్న బాబు మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం తెలుగుదేశం ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రభుత్వంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ప్రతి నెల ఒకటో తారీకున లబ్ధిదారులకు ప్రభుత్వ అధికారులచే ఇంటి వద్దనే అధికారులు పంపిణీ చేసేలా చేస్తున్నదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్ రెడ్డి, ఏపిఎం గురుమూర్తి, పంచాయతీ కార్యదర్శి సురేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు సి.వెంకట





ప్రసాద్, రావిళ్ల గిరి, మాజీ సర్పంచ్ రామభద్ర, సుబ్రహ్మణ్యం, దొరస్వామి, గంగయ్య, నీలవర్ణం, చిన్న స్వామి రెడ్డి, కృష్ణారెడ్డి, గోపీ, స్థానిక టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 24 నుండి అక్టోబర్ 02వ తేదీ వరకు శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు.



**తిరుపతి/ప్రభ న్యూస్/సెప్టెంబర్ 01** తిరుమల శ్రీవారి ఆలయంలో సెప్టెంబర్ 24 నుండి అక్టోబర్ 02వ తేదీ వరకు సాలకట్ల బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించనున్నారు. సెప్టెంబర్ 23వ తేదీ సాయంత్రం అంకురార్పణతో ఈ ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి.శ్రీవారి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని సెప్టెంబర్ 16వ తేదిన శ్రీవారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నారు.బ్రహ్మోత్సవాల్లో ప్రతి రోజు ఉదయం 8 నుండి 10 గంటల వరకు మరియు సాయంత్రం 7 గంటల నుండి 9 గంటలవాహన సేవలు ఉంటాయి.వాహన సేవల వివరాలు :24/09/2025- సాయంత్రం 05:43 నుండి 6.15 గంటల మధ్య మీన లగ్నంలో ధ్వజారోహణం, రాత్రి 9 గంటలకు పెద్ద శేష వాహనం.25/09/2025-ఉదయం 8 గంటలకు చిన్న శేష వాహనం, మధ్యాహ్నం 1 నుండి 3 గంటల వరకు స్నపనం, రాత్రి 7 గంటలకు హంస వాహనం26/09/2025 -ఉదయం 8 గంటలకు సింహ వాహనం, మధ్యాహ్నం 1 గంటకు స్నపనం, రాత్రి 7 గంటలకు ముత్యపు పందిరి వాహనం27/09/2025 - ఉదయం 8 గంటలకు కల్పవృక్షం వాహనం,మధ్యాహ్నం 1 గంటకు స్నపనం, రాత్రి 7 గంటలకు సర్వ భూపాల వాహనం28/09/2025 -ఉదయం 8 గంటలకు మోహినీ అవతారం, సాయంత్రం 6:30 నుండి రాత్రి గరుడ వాహనం29/09/2025 - ఉదయం 8 గంటలకు హనుమంత వాహనం, సాయంత్రం 4 గంటలకు స్వర్ణ రథం, రాత్రి 7 గంటలకు గజ వాహనం30/09/2025 - ఉదయం 8 గంటలకు సూర్యప్రభ వాహనం,రాత్రి 7 గంటలకు చంద్రప్రభ వాహనం01/10/2025 - ఉదయం 7 గంటలకు రథోత్సవం, రాత్రి 7 గంటలకు అశ్వ వాహనం02/10/2025 - ఉదయం 6 నుండి 9 వరకు చక్రస్నానం, రాత్రి 8:30 నుండి 10 గంటల వరకు ధ్వజావరోహణం.

# కూలే వరకు పట్టించుకోరా?



**శ్రీకాళహస్తి : ప్రభ న్యూస్ ఆర్ సి ఇంచార్జ్** :తొట్టంబేడు మండలంలోని కొత్త కండ్రిగ గ్రామంలో విద్యుత్ స్థంభం నేల కొరగటానికి సిద్ధమైంది. ఈ సమస్యను పలుమార్లు విద్యుత్ శాఖ దృష్టికి తెచ్చినా పట్టించుకోవటం లేదని వాపోతున్నారు. మండలంలోని గ్రామాల్లో విద్యుత్ స్థంభాలు నెలకొరగటానికి సిద్ధం కాగా అలాగే విద్యుత్ లైన్లు చేతులందుతున్నాయి. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో అంతుపట్టని స్థితి చోటు చేసుకుంది. ఈ మండలంలో అత్యధిక భాగంగా వ్యవసాయం సాగుతుంది. అయితే విద్యుత్ లైన్లు, స్థంభాల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. జ్ఞానమ్మకండ్రిగలోని రైతు శ్రీనివాసులురెడ్డి పొలాల్లో విద్యుత్ స్థంభం పక్కకు ఒరిగింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రమాదం జరగకముందే స్పందించాలని కోరుతున్నారు.

# నూతన తాసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన వలిపి నవీన్



**చిట్టమూరు ప్రభ ప్రతినిధి** చిట్టమూరు మండల తహసీల్దార్‌గా వలిపి నవీన్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు.గూడూరు సివిల్ సప్లై డిటి విధులు నిర్వహిస్తూ బదిలీ అయ్యారు.ఈ సందర్భంగా తాసిల్దార్ నవీన్ మాట్లాడుతూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటు రెవెన్యూ పరమైన సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.అనంతరం రెవెన్యూ సిబ్బంది నూతన తహసీల్దార్ కు పుష్పగుచ్ఛాన్ని అందించి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# పైపుల రోడ్లో బెల్లం "టి"

## జోగి రమేష్ చేతుల మీదగా నూతన ప్రారంభం



**ప్రభ ప్రతినిధి విజయవాడ** వై.యస్ ఆర్ కాలనీ,పైపులు రోడ్డు మార్గంలో నూతనంగా ప్రారంభించిన లికొల్హాపూరి బెల్లం టీ షాపు(అఫ్రోజ్ బాయ్ దోస్తీ చాయ్ కార్యక్రమంలో పాల్గొని యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రివర్యులు మరియు మైలవరం నియోజకవర్గ ఇంచార్జ్ జోగి రమేష్ ఈ కార్యక్రమంలో గుంటూరు పార్లమెంట్ సలహాదారు పోతిన మహేష్ ఎంపీపీ చెన్ను ప్రసన్నకుమారి కో ఆప్షన్ షేక్ అల్తాఫ్ ఎంపీటీసీ షేక్ సైదాబి వలి రాష్ట్ర సంచార జాతుల డైరెక్టర్ మారేపల్లి సైదా రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ విభాగం జనరల్ సెక్రెటరీ నక్క ప్రభుదాస్ జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు పరికల శ్రీనివాస్, విజయవాడ రూరల్ మండల పార్టీ కన్వీనర్ కిషోర్ మరియు స్థానిక వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కౌంటర్ల ఏర్పాటు ప్రక్రియ పరిశీలించిన ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి



**శ్రీకాళహస్తి , టౌన్ ప్రభ ప్రతినిధి** శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానంలో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి పలు సంస్కరణలు చేపట్టారు. ఇందులో భాగంగా దేవస్థానంలో ఉండే కౌంటర్లను ఒకే చోట ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో ఏర్పాటుచేసిన షెడ్డును సోమవారం సాయంత్రం పరిశీలించారు. అలాగే కౌంటర్ల ఏర్పాటు ప్రక్రియను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు పాల్గొన్నారు.

# జై గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం



**ప్రభ, సూళ్లూరుపేట ప్రతినిధి**సూళ్లూరుపేట లోని జై గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సినీ నేపథ్య గాయకుడు, రాము తన చిన్ననాటి మిత్రుడు వల్లి ప్రసాద్ ను శాలువాలతో ఘనంగా సన్మానించారు రాము మాట్లాడుతూ వల్లి ప్రసాద్ మేమందరం చిన్నప్పటినుంచి మంచి మిత్రులు అని, ఎలిమెంటరీ స్కూల్ నుంచి ఇద్దరు చదువుకున్నామని ఈరోజు తిరుపతి జిల్లా బిజెపి పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనందుకు ఎంతో సంతోషంగా ఉందని బిజెపి పార్టీ అంటే సముద్రమని అటువంటి సముద్రంలో ఆ పార్టీ వల్లి ప్రసాద్ గుర్తించి ఇవ్వడం చాలా సంతోషమని ఆయన అన్నారు వల్లి ప్రసాద్ మాట్లాడుతూ నాకు ఎంతో సహాయ సహకారాలు అందిస్తూ నన్ను ముందుకు నడుపుతున్న నా నాయకుడు పాపా రెడ్డి పురుషోత్తమ రెడ్డి ఆశీర్వాదంతోనే ఈరోజు జిల్లా స్థాయికి పార్టీలో స్థానం కల్పించాలని ఆయనకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నాను అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సినీ గాయకుడు మనో మేనేజర్ శ్రీరాములు మరియు వల్లి ప్రసాద్ మిత్రులు కొక్కు బాలయ్య, సూళ్లూరుపేట గోకుల కృష్ణ కాలేజ్ లెక్చరర్ కుమార్, ప్రింటింగ్ ప్రెస్ రమేష్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# అంగరంగ వైభవంగా వినాయకుని నిమజ్జన ము రాయ దొరువులో



**ప్రభ వాకాడు ప్రతినిధి** వాకాడు మండలంలోని పూడి రాయ దొరువు గ్రామంలో యువత ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా వినాయకుని నిమజ్జనాన్ని సోమవారం ఉదయం ఆ గ్రామంలో నీ యువకులు వినాయకుని గ్రామ ఉత్సవాన్ని నిర్వహించి అనంతరం సముద్ర తీరానికి ట్రాక్టర్ల ద్వారా ఊరేగింపుగా వెళ్లి వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు గ్రామంలోని ప్రజలందరూ పాల్గొని డప్పు వాయిద్యాలతో బానిసంచా వేడుకలతో వివిధ రకాల పుష్పాలతో స్వామిని అలంకరించి అత్యంత వైభవంగా కార్యక్రమాన్ని నిర్వహించారని గ్రామ పెద్దలు తెలిపారు

# ప్రకాశం కాలనీలో వైభవంగా వినాయకుని వేడుకలు




**ప్రభ ప్రత్యేక ప్రతినిధి** కోట మండలం విద్యానగర్ లోని ప్రకాశం కాలనీ గ్రామంలో ఏఎన్ఐ నాగేశ్వరరావు కుమార్తె గాయత్రి ,కుమారుడు నాని ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు.వివిధ రకాల పుష్పాలతో స్వామిని అలంకరించి అత్యంత వైభవంగా పూజలు పరిష్కారాలు. తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. వినాయకుని నిమజ్జనాన్ని సోమవారం ఉదయం ఆ గ్రామంలో నీ గ్రామస్తులు వినాయకుని గ్రామ ఉత్సవాన్ని నిర్వహించి. సముద్ర తీరానికి ట్రాక్టర్ల ద్వారా ఊరేగింపుగా వెళ్లి వినాయక నిమజ్జన కి గ్రామంలోని ప్రజలందరూ పాల్గొని డప్పు వాయిద్యాలతో బానసంచా లు కాలిస్తూ అంగరంగ వైభవంగా తో సమచనానికి తరలి వెళ్లారు.

# విజ్ఞానాన్ని పెంపొందించుటకు గ్రంథాలయాలు : డైరెక్టర్



**శ్రీకాళహస్తి : ప్రభ న్యూస్ ఆర్ సీ ఇన్చార్జ్** :విద్యార్థులలో నిగూఢంగా ఉన్న నైపుణ్యాలను పెంపొందించుటకు గ్రంథాలయాలు ఎంతో దోహదపడుతుందని గ్రంథాలయ సంస్థ రాష్ట్ర డైరెక్టర్ కృష్ణమోహన్ అన్నారు. ఆదివారం ఆయన శ్రీకాళహస్తిలోని శాఖా గ్రంథాలయాన్ని తనిఖీ చేసారు. యువత ప్రతి ఆదివారం గ్రంథాలయాన్ని సందర్శించాలని ఆయన అభిప్రాయపడ్డారు. గ్రంథాలయాల ద్వారా ఎంతో మంది ఉన్నత శిఖరాలను అవరోధించారని వివరించారు. ఆయనతో పాటు జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆర్వీఆర్ఎస్ఎస్ శర్మ ఉన్నారు. గ్రంథాలయంలోని పాఠకులతో మాట్లాడుతూ ఇక్కడ అందిస్తున్న సేవలను గురించి వాకబు చేసారు. అలాగే గ్రంథాలయంలో సదుపాయాలు, ఇంకా ఏమి కోరుకుంటున్నారో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక గ్రంథాలయాధికారి లావణ్య ఏర్పాటు చేసిన బహుమతుల ప్రధానోత్సవంలో విజేతలకు బహుమతులు అందించారు.

Printed published & owned by R.VINAY D.NO 1_4/4_20 kamakotinagar Vijayawada. Krishna dist ANDHRAPEDESH. Printed at Arunodaya note bookmanufacturees P Ltd. H no 33..5..8.papaiah streetseetharamapuram Vijayawada 520002 Krishna district.ANDHRAPRADESH. Editor : R. Vinay. Executive Editor : Valipi Srinivasulu.Cell no; 9494181170 Title Code : APTEL/16168 RNI NO. 2022/83523